# పవిత్రహృదయం

★రచన: శ్రీ శిష్ట★

బండిలో వస్తోంది. వీధి అరుగులమీద నుంచుని ప్రజలు వింతవస్తువుని చూచినట్లు ఆశ్చర్యంగా చూస్తున్నారు ఆసహజ గాంభీర్యమును అసహజ ఆనందమును ప్రస్తుత పరిస్థితులు జయిస్తున్నాయి. తన్ను ఎందుకు ఇంతగా చూస్తున్నారని బాధపడుతోంది మనస్సు బండిదిగి ఇంటికి వస్తోంది తండ్రితో పాపం ఆదురదృష్టవంతురాలు అమ్మ చెప్పింది; మంచముమీద పండుకొన్న కొడుకుతో "వస్తోందనీ" ఇతరులు చూస్తే వారి మనస్సులు విలపిస్తాయని బొటబొట రాలిన కన్నీటిని తుడిచివేసుకున్నాడు బ్రహ్మాండము మీద_ అమ్మ చూస్తోంది బలవంతంగా అడుగులు వేస్తూ వస్తూన్న కోడలను, పాపం అమ్మకుకూడ కళ్ళనీళ్లు తిరిగాయి' ముఖం మరోప్రక్కకు త్రిప్పుకుంది_ లోపలవున్న నాన్నతో ఏమి తెలియని చెల్లెలు 'వదిన వస్తోందని' సరదాతో చెప్పింది- నాన్న మాట్లాడలేక పోయాడు- సమాధానం చెప్పుదామనుకొన్నాడు కాని నోరు స్వాధీనం తప్పింది- లేచి వియ్యంకుడిని కోడలును తీసుకు వద్దామనుకున్నాడు లోపలికి, కాని కాళ్ళు కదలలేదు, ఎంత ప్రయత్నించినా .ఏమి సమాధానం చెప్పగలనని మనస్సు వేగంగా ఆలోచిస్తోందిఅవుసరం లేకపోయినా ఎప్పుడుచూద్దామా ఆదయార్ద్ర చిరంతనానందవిగ్రహమును అన్నట్లు కళ్ళు ఎదురు చూస్తున్నాయి-

'గుమ్మంలో అడుగుపెట్టింది. ఇంతసేపు ఎదురు చూస్తూ వున్న నేత్రద్వయం మూతపడింది- తన దరిద్రముఖాన్ని పవిత్రహృదయానికి చూపుటకు ఇష్టంలేక బహుప్రయత్నంమీద వెనక్కు త్రిప్పుకొన్నాడు. వచ్చిన ఇరువురు అట్లాగే నిలబడిపోయారు ఎవరితో ఏవిధంగా మాట్లాడాలో ఎవరికి తెలియటం గతిస్తున్నట్లైన ఒక నిలవం ఉండవచ్చు. కొన్నిపటికి చిన్నచెల్లెలు చెంబుతెచ్చి కాళ్ళు కడుగుకొన్నందుకు నీళ్ళు పట్టుకువచ్చిందంతా ఎక్కడనున్నాడో ఇప్పుడు తెలిసింది కాబోలు మామగారిని పేరుపెట్టి పిలిచాడు మాట్లాడలేదు- తిరిగి మాలిగా పిలచాడు, ఇద్దరకు వారిప్రక్కకు ముఖంత్రిప్పి జరిగిన అన్యాయమునకు క్షమించమన్నట్లు నమస్కారం చేశాడు- చెయ్యలేదు కాని సాష్టాంగ నమస్కారము చేయుంవాడే మామగారు మంచముమీదకుపోయి కూర్చున్నాడు- తల వంచేసింది దైవమును తలచుకుంటూ అబల. ఇంతట్లోకి ఏమి సమాధానం చెప్పగలమను దిగాలుముఖాలతో వచ్చారు నాన్న అమ్మతో పలికి తల్లి కోడలును లోపలకు తీసుకుపోదామనుకొందికానీ ఏమీచెయ్యలేకపోయింది_ చూచింది—చూచింది తల్లికి పెగ్గువేసింది; కోడలును చూస్తూంటే సిగ్గేకాదు భయముకూడా వేసింది, తల్లికేకాదు, తండ్రికికూడ- అంతా నిశ్శబ్దం నిశ్శబ్దాన్ని వీధులలోని గుసగుసలు పాడు చేస్తున్నాయి తండ్రి చిట్టచివరకు వియ్యంకుడిని కాళ్ళు కడుక్కోమన్నాడు- చిన్న చెల్లెలు వదినను లోపలకు లాక్కువెళ్ళింది_ మాట్లాడకుండ అంతా మానాత్తే, మాయిష్టం అనుభావంతో అనుసరించింది మగదలు లాక్కువెడుతోంటే లోపలకు,

గిగాలుగాడున్నా సహజంగా ఐశ్వర్యదేవత నుగుటచే అప్పటి మట్టుకయిన క్రొత్తశోభ వచ్చింది_ అప్పుడు రాత్రి సుమారు 1 గంటలు అయుండవచ్చు- నిద్ర పట్టడంలేదు! బాబు ఎట్లాగున్నా ఆత్మసఖికి సమాధానం చెప్పి ఓదార్చ

టం ఎట్లా [illegible]న్న ఆలోచన నిద్రాభంగం చేస్తోంది, మిగిలినవారంతా నిద్ర పోతున్నారో లేక నిద్ర పోయినట్లు నటిస్తున్నారో తెలియదు. లేచి వచ్చింది ఆ నిర్భాగ్యురాలు ఇప్పుడేనా లేచిలేచి తానికి ఒక్క సారి మాట్లాడుదామని- మంచము దగ్గరకు వచ్చుసరికే . . . రోజులనుంచి లేవ లేనివాడు ఒక్కసారి లేచి ప్రేమంతా చూపిస్తూ ఒక్క ముద్దుతో ఆహ్వానించాడు మంచంమీదకు. కూర్చుంది నిస్సహాయు రాలు; దుఃఖము పొంగి పొరలివస్తోంది! బయటకు ప్రదర్శించడంలేదు భర్త బాధపడతాడని_ దుఃఖము దిగమ్రింగు కుంటు న్నది కాని అది ఆసమయంలో శక్యమా! కళ్ళ నుంచి ఒక్కసారి కన్నీటివర్షం కురిసింది, అది వర్షంకో మో తుపానేమోలేక అంతకంటె బల మైనదై ఉండవచ్చు- ఝంఝూమారుతము హృదయమును వేరంటు పెల్లగిస్తోంది. అబల ఆగ లేకపోయింది- భర్త తనకన్న నిర్బలుడని తెలి సుండికూడ భర్తమీద శిరస్సు వాల్చేసింది, చేతు లతో తలను ఎత్తలేదు, కారణం అశక్తత— అదియునుగాక ఆమె పుణ్యస్త్రీ. కాని ఆమెలో ఆ చంచలభావము యొక్క శక్తియందు ఈ భా రము వొక లెక్కయా? తనివితీరని ఆలింగనము చేసుకొన్నారు చివరకు అన్నాడు "నాకో రికి తీరుస్తానని చేతిలో చేయివెయ్యి" రెండుచేతు లను తన చేతులలో వుంచుకొని కూడ-

"మీకు సుఖమును చేకూర్చపనిని ఏదైన తప్ప కుండా చేస్తాను. చివరకు ప్రాణమునైన . . . అని చేతిలో చేయివేయబోయి తన జీవితేశుని చేతిలో తనచేతులు చిక్కుకొని వున్నాయని తెలుసుకొంటుంది-

"ప్రాణత్యాగం" అన్నమాటను ఉపసంహ రించుకొని చేతిలో చేయివేయి అని ఒక్కచేయి వదలలేక వదలలేక వదిలాడు

" . "చెయ్యివేసింది చేతిలో-

పెద్దనిట్టూర్పు తీశాడు; తన హృదయమును చెప్పదలుచు కున్నాడు ఆమెతో 'నావి రెండు కోర్కెలు'.

నీకు నావలన జరిగిన అపచారములకు నన్ను క్షమించుట

కనీసం నా ఆత్మశాంతికైనా తిరిగి నీవుపెళ్ళి చేసుకొనుట"-

ఆమె హృదయం తిరిగి స్వస్థానం తప్పింది తరువాత కొంతవరకు ఏమిచెప్పాడో వినబడలేదు. 'ఇంతకాలం నీతో సుఖమును పంచుకొనుట కయినా ప్రయత్నము చేయలేదు ఏవేవో గాలి మేడలు నిర్మించుకొని ఇన్నినాళ్ళు నీ కోరికలను చంపుకొని నీతో భవిష్యత్తులో ఏదో ఉజ్వల జీవి తమును గడుపుదామనుకొని నేను సుఖమును. . నీవు తప్పకుండా వివాహము చేసుకొంటే నా ఆత్మకు శాంతికలుగుతుంది. నేను సుఖమరణ మును పొందలేను. లేకపోతే నీ భవిష్యత్తును ఆలోచిస్తూ ఇట్లా బాధపడుతూ వుండడమే. నీకు పెళ్లి అవలేదనుకో యిప్పటివరకు. నన్నుగురించి మరిచిపో నామాట ఆసలురానీకు నీవు నీభర్తతో సుఖముగా కాలంగడుపుతేనే నేను స్వర్గమునకు వెడతాను- లేకపోతే నీమూలమున నేను నరక మును అనుభవించవలసి వస్తుంది- నీపెళ్లికి శుభ కాంక్షలు ఇస్తోంది ఈ దరిద్రకొరిన్యహృదయం- ఈ హృదయము నీకు ఒక్కసారైన సుఖమునిచ్చి మనసారా మాట్లాడలేదు- నన్నుమాత్రం హృదయ పూర్వకంగా క్షమించు- మా నాన్న మాఅమ్మ నీయందుచేసిన అపరాధమునకు వారిని క్షమించు- మరొకవిధంగా అనుకోకు నీతో కనీసం ఈ మాటలనైన మాట్లాడుటకు ఈ రెండురోజుల జీవితాన్ని పొడిగించాడు- ఈ సహాయమునకు భగవంతునికి నా కృతజ్ఞతాభినందనములు నా కడసారిమాటలు మీవారితోను మావారితోను చెప్పి నా కోరికతీర్చు లేకపోతే నేను నరకం అనుభవించేను ఉసురు నీకు తగుల్తుంది ఇన్ని మాటలు ఎట్లా మాట్లాడేడో తెలియదు ఆ మమ కారమె కారణమైయుండాలి ఆ పవిత్ర హృద యమే ఇచ్చియుండాలి ఇంతశక్తిని ఆ పవిత్ర వాణే పలికిఉండాలి ఈ మాటలు.